

ಕರ್ನಾಟಕ ಪ್ರಭುತ್ವಂ

పరిసర అధ్యయనం

ENVIRONMENTAL STUDIES

అభ్యాస సహిత పాఠ్యపుస్తకం

TEXT CUM WORK BOOK

(పరిష్కృత - REVISED)

Part-2

తెలుగు మాధ్యమం

TELUGU MEDIUM



రెండవ తరగతి

SECOND STANDARD

ಕರ್ನಾಟಕ ಪಾಠ್ಯ ಪುಸ್ತಕ ಸಂಘಂ (ರಿ.)
6ವ ಕ್ರಾಸ್, ಮಲ್ಲೇಶ್ವರಂ,
ಬೆಂಗಳೂರು – 560 003.

@KTBS
NOT TO BE REPUBLISHED

విషయ సూచిక

J9F9F2

క్రమ సంఖ్య	పాఠం	పుట సంఖ్య
10	మన అందరి ఆస్తులు	1 - 7
11	ప్రయాణం	8 - 18
12	మా కుటుంబం	19 - 25
13	పండుగొచ్చింది పండుగ	26 - 32
14	పెద్దల సంరక్షణ	33 - 35
15	సహాయం - సహకారం	36 - 40
16	ఆడుతూ ఆనందించండి	41 - 48
17	మాకు ఇవి కూడా కావాలి	49 - 53
18	ఆకాశ వీధిలో	54 - 62
19	ఎంతో చక్కటి మాఊరు	63 - 70

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం – 10

మన అందరి ఆస్తులు

E9K1S6


ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు

- ప్రజా ఆస్తులను గుర్తించగలరు. వాటి అవసరాల గురించి,పెద్దలనడిగి తెలుసుకుంటారు.


చిత్రాన్ని గమనించండి. సుజాత ఎక్కడ నిలబడి ఉందో గమనించండి. ఇది సుజాత ఇల్లు. ఇంటికి ఆమె బడి చాలా దూరం. సుజాత తన స్నేహితులతో కలిసి ప్రతిరోజూ బడికి వెళ్తుంది.

సుజాత బడికి వెళ్ళేటప్పుడు ఏయే స్థలాలను దాటి పోతుంది?. మీరు ఆమెతో వెళ్ళి, వాటిని గుర్తించండి. సుజాత వాటినిగురించి చెప్పుతుంది.

బాణపు గుర్తు ఉన్న చోటునుండి ప్రారంభించండి.




© KTBS NOT TO BE REPUBLISHED




మా ఇంటినుండి బడికి వెళ్ళునప్పుడు మొదట తపాలా ఆఫీసు ఉంది. ఇక్కడినుండి దూర ప్రాంతాలలో ఉన్న స్నేహితులకు బంధువులకు ఉత్తరాలను పంపపచ్చును.

మీ ఊరిలోని తపాలా ఆఫీసుకు వెళ్ళి, అక్కడి పనులు గురించి తెలుసుకోండి.




ఇదిగో ! ఇది వీధిదీపం, రాత్రివేళ జనులు తిరగడానికి వెలుగు కావాలి కదా అందు కొరకు వీటిని అక్కడక్కడ ఏర్పాటు చేసి ఉంటారు.

@ITBS NOT TO BE REPUBLISHED




ఇది వీధిలోని కొళాయి ఇక్కడ ఎవరైనా నీళ్ళు పట్టుకోవచ్చును. కొళాయిని విరగ్గొట్టరాదు. నీటిని వృథా చేయరాదు.




వేర్వేరు ఊర్లకు వెళ్ళు బస్సులు ఒక చోటకు వచ్చి నిలబడు స్థళాన్ని బస్ నిలయం అంటారు. మీ ఊరి బస్ నిలయంను సందర్శించి, అక్కడ శుభ్రత గురించి తెలుసుకోండి.

© KTBS NOT TO BE REPUBLISHED




ఇది మరుగుదొడ్డి. అందరి సౌకర్యం కోసం వీటిని ఊళ్ళో అక్కడక్కడ కట్టిస్తారు. ఇవి ఎందుకో తెలుసుకోండి. ఎక్కడంటే అక్కడ మల మూత్ర విసర్జన చేయరాదు. మరుగుదొడ్లను ఉపయోగించడం అలవాటు చేసుకోండి.



ఇది ఊరిలోని చౌకదుకాణం డిపో. ఇక్కడ తక్కువధరకు బియ్యం, గోధుమ, దుకాణం చక్కెర, నూనె మొదలైన వస్తువులు దొరుకుతాయి.

© SCERT NOT TO BE REPUBLISHED



ఇది ఆసుపత్రి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ఆసుపత్రులు అవసరం. మీరు ఏ సందర్భంలో ఆసుపత్రికి వెళ్ళారో చెప్పండి?



ఉద్యానవనం దాటగానే మా బడి వస్తుంది. ఈ ఉద్యానవనంలో రకరకాలైన మొక్కలు, వృక్షాలు, తీగలు ఉంటాయి. పక్షులు, కీటకాలు ఎగురుతుంటాయి కూర్చోవడానికి రాతి బెంచీలు ఉంటాయి. ఇది సుందరమైన ఉద్యానవనం.

© SCERT BS NOT TO BE REPUBLISHED



ఇది మా బడి. ఇది పెద్దగా ఉంది. ఇక్కడ ఎనిమిది గదులున్నాయి. బడి కుడి వైపు ఆట మైదానం ఉంది. దానిని నేను మా స్నేహితులు శుభ్రపరుస్తాం. మా పాఠశాల అంటే నాకు చాలా ఇష్టం.

© SCERT TBS NOT TO BE REPUBLISHED

మీ పాఠశాల గురించి రెండు వాక్యాలు చెప్పండి


సుజాత ఇంటి నుండి పాఠశాలకు వెళ్ళు దారిలో మీరు ఏమేమి చూశారు? కింది పట్టికలో రాయండి.

క్ర.సం	చూచిన ప్రదేశం	ఇవి మీ ఊరిలో ఉన్నచో (✓) వేయండి.	ఇవి మీ ఊరిలో లేనిచో (×) వేయండి.
1			
2			
3			
4			
5			
6			
7			
8			
9			
10			

@KTBS NOT TO BE REPUBLISHED

ప్రజలకు సహాయం చేయడానికి ఊర్లో బడి, తపాలా కార్యాలయం, ఆసుపత్రి, చౌకదుకాణం, మరుగుదొడ్లు, బస్ నిలయం, వీధిదీపాలు, వీధి కొళాయిలు ఉంటాయి. ఇవన్నియు మన అవసరాలను తీరుస్తాయి. ఇవి మనందరి ఆస్తులు. కాబట్టి అవి సార్వజనిక ఆస్తులు.

మీ ఊరిలో గల ప్రజా ఆస్తులను కింది వృత్తాలలో రాయండి. ప్రతి ఆస్తి ఉపయోగం మీ ఉపాధ్యాయులు లేక మీ పెద్దలను అడిగి తెలుసుకోండి.



@KTBS
NOT TO BE REPUBLISHED

ఊరి ప్రజలందరు ఉపయోగించే సౌకర్యాలే ప్రజా ఆస్తులు. ఈ సౌకర్యాల అవసరం మనందరికీ ఉంది. ప్రజా ఆస్తులకు హాని కల్గించకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. సార్వజనిక కొళాయిలు, వీధి దీపాలకు హాని కల్గించకూడదు. సార్వజనిక మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకోవాలి. ఉద్యానవనాలలో వ్యర్థ పదార్థాలు వేయరాదు.

ఒక వాక్యంలో సమాధానమివ్వండి.

1) తపాలా ఉత్తరాలను మీరు ఎక్కడినుండి పొందుతారు?

_____

_____

2) మీ ఊరి ఆసుపత్రి నుండి మీకేమి ప్రయోజనం?

_____

_____

3) ఊరిలో బస్సులు వచ్చి, నిలిచే స్థలం పేరేమి ?

_____

_____

4) మీ బడి సుందరంగా ఉండడానికి మీరు ఏం చేస్తారు ?

_____

_____

5) వీధి కుళాయి ఎందుకుంటుంది?

_____

_____

సార్వజనిక ఆస్తులు - మనందరి ఆస్తులు



@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం - 11

ప్రయాణం

K6B5U8

ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు

- ప్రయాణ సాధనాలను వేగవంతమైనవి మరియు నిదానమైనవిగా వర్గీకరిస్తారు.
- భూమి, జల మరియు వాయు మార్గాలను గుర్తిస్తారు.

➢ మీరు బడికి ఎలా వెళ్తారు ?

➢ మీరు వేరే ఊరికి వెళ్ళాలంటే ఎలా వెళ్తారు?

ఒకచోటు నుండి వేరొక చోటుకు జనులను, సామగ్రిని సాగించే సాధనాలే వాహనాలు.


మీరు చూసిన ప్రయాణ సాధనాల పేర్లను రాయండి.


1. _____
2. _____
3. _____
4. _____
5. _____
6. _____
7. _____
8. _____

@KTBS NOT TO BE REPUBLISHED


కింది చిత్రాలలో గల వాహనాల పేర్లు ఇవ్వబడిన చదరాలలో రాయండి.

























© @KTBS NOT TO BE REPUBLISHED

కింద పేర్కొన్న వాహనాలను వేగంగా, నిదానంగా చలించే వాహనాలుగా (✓) గుర్తుతో గుర్తించండి.


క్ర.సం	వాహనాల పేర్లు	నిదానంగా చలిస్తుంది	వేగంగా చలిస్తుంది
1	సైకిల్		
2	ఎద్దులబండి		
3	బస్సు		
4	రైలు		
5	విమానం		
6	లారి		
7	గుర్రపు బండి		
8	మోటార్ సైకిల్		
9	ఆటోరిక్షా		
10	పడవ		


@KTBS NOT TO BE REPUBLISHED






రహీం యొక్క ఊరు కార్వార్. అతని తాతగారి ఇల్లు ఉడిపిలో ఉంది. ఇప్పుడు రహీం తన తాతగారి ఇంటికి బయల్దేరాడు. కింది ఏ వాహనంలో ప్రయాణం చేస్తే రహీం త్వరగా తన తాతగారి ఊరు చేరుతాడు? ఆ వాహనం ముందు (✓) గుర్తు పెట్టండి.












హరిణి శివమొగ్గ నుండి తన అవ్వగారిల్లు గల తుమకూరుకు ఏ వాహనంలో వెళ్తే మంచిది? ఆ వాహనం ముందు (✓) గుర్తు వేయండి.





@KITS NOT TO BE REPUBLISHED

కలబురగిలో రమేష్, జాన్ ఇరుగుపొరుగు ఇండ్లలో ఉన్నారు. వారిద్దరూ ఒకే ఆఫీసులో పని చేస్తారు. ప్రతిదినం రమేశ్ సైకిల్‌లో మరియు జాన్ మోటార్ బైక్‌లో ఒకే సమయంలో ఇంటినుండి కార్యాలయానికి బయలుదేరుతారు. వీరిలో ఎవరు త్వరగా కార్యాలయం చేరుతారు? ఇవ్వబడిన చదరంలో (✓) గుర్తు వేయండి.



కింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

- **నేలపై చలించు ఏవైనా 4 వాహనాల పేర్లను రాయండి ?**

- **నీటిపై చలించు వాహనాలను చూశారా ? వాటి పేర్లను రాయండి ? మీరు వాటిలో ప్రయాణం చేశారా ? చెప్పండి.**

- **గాలిలో చలించు వాహనాలను గురించి మీకు తెలుసా ? ఒక వాహనం పేరు రాయండి ?**

© NOT TO BE REPUBLISHED

కింద కొన్ని వాహనాల పేర్లు ఇవ్వబడ్డాయి. అవి ఎక్కడ చలిస్తాయో కింది పట్టికలో రాయండి.

లారి, బస్సు, సైకిల్, బోటు, విమానం, కారు, ఎద్దులబండి, పడవ, హెలికాప్టర్, గుర్రపు బండి, మోటార్ సైకల్, తెప్ప.

క్ర. సం	నేలపై చలించు వాహనాల పేర్లు	నీటిపై చలించు వాహనాల పేర్లు	గాలిలో చలించు వాహనాల పేర్లు
1			
2			
3			
4			
5			
6			


@KTBS NOT TO BE REPUBLISHED

- **నేలపై చలించే వాహన సౌకర్యాలను భూమార్గాలు అంటారు.**
- **నీటిపై చలించే వాహన సౌకర్యాలను జలమార్గాలు అంటారు.**
- **గాలి చలించే వాహనాలను వాయుమార్గాలు అంటారు.**

రంగులు వేయండి.

కింద ఇచ్చిన చుక్కలను కలిపి, రంగులు వేయండి. ఇవి ఏ వాహనాలో రంగు వేయండి.


కింద ఇచ్చిన చుక్కలు కలిపి రంగు వేయండి అవి ఏ వాహనాలో గుర్తించండి.




©KTBS
NOT TO BE REPUBLISHED

కింది చిత్రాలలో వాహనాలు, వాటి ప్రయోజనాలు ఇవ్వబడినవి. వాటిని గీత గీసి జతపర్చండి.



















@KTBS NOT TO BE REPUBLISHED



పై చిత్రాలలోని వాహనాలలో జనులను సాగించే వాహనాలకు ○ గుర్తు వేయండి. సామాన్లను సాగించే వాహనాలకు □ గుర్తు వేయండి. రెండింటినీ సాగించే వాహనాలకు △ గుర్తు వేయండి.

అగ్గి పెట్టెలను జోడించి రైలు బొమ్మను తయారు చేయండి. కాగితాలతో విమానపు బొమ్మను తయారు చేసి ఇంటిలో ఎగుర వేయండి.

నేనెవరు పొడపు కథ విప్పండి

ఎగురుతాను పక్షిని కాదు
మెరుస్తాను చుక్క కాదు
చక్రముంది కారు కాదు
వేగముంది చిరుత కాదు
నా పేరు చెప్పండి?

రోడ్డు (దారి)లో నడవలేను
ఆకాశంలో ఎగురలేను
మెరపు నా పరుగు
చుక్ బుక్ నా ఆట
నా పేరు చెప్పండి?

చూడండి నా ఆట
నీటిమీద నా పరుగు
లేదు రెక్కల బెడద
నాకు లేదు సమస్య
నా పేరు చెప్పండి?

NOT TO BE REPUBLISHED @KTBS

పాఠం - 12


మా కుటుంబం

R5E8C4

ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు

- కుటుంబంలోని వైవిధ్యమును గుర్తిస్తారు.
- కటుంబం ఒక పరస్పర ఆధారిత వ్యవస్థ అని తెలుసుకుంటారు.
- మేము ఇతరులవలెనే ఉన్నాం. కాని ఇతరుల కంటే భిన్నం అని తెలుసుకుంటారు.

కింది చిత్రాలను చూడండి. ప్రతి కుటుంబంలోని సభ్యుల సంఖ్యను లెక్కించి, రాయండి.

క్ర.సం	కుటుంబ చిత్రం	కుటుంబ సభ్యుల సంఖ్య
1వ కుటుంబం		
2వ కుటుంబం		
3వ కుటుంబం		


© KSEBS NOT TO BE REPUBLISHED

4 వ కుటుంబం		

- చాలా తక్కువ సభ్యులు గల కుటుంబం ఏది ?
- చాలా ఎక్కువ సభ్యులు గల కుటుంబం ఏది ?
- మీ ఇంటిలో ఉండే కుటుంబ సభ్యుల సంఖ్య చెప్పండి ?

కింది చిత్రాలు గమనించండి. ఏ చిత్రంలో తక్కువ ప్రజలు ఉన్నారో (✓) గుర్తుతో చూపించండి.





ఖాళీలను నింపండి.



చాలా తక్కువ సభ్యులు గల కుటుంబాన్ని చిన్న కుటుంబం అంటారు. చాలా ఎక్కువ సభ్యులు గల కుటుంబాన్ని పెద్ద కుటుంబం అంటారు.

NOT TO BE REPUBLISHED © SCERT BS

విమల కుటుంబంలో అవ్వ, తాత, అమ్మ, నాన్న, అన్న మరియు విమల మొత్తం ఆరుమంది ఉన్నారు.



విమల కుటుంబ చిత్రాలను గమనించండి. అక్కడ ఏమి జరుగుచున్నదో తెల్పండి. మీ ఇంట్లో మీ పనులకు ఎవరు సహాయ పడుతారు? చెప్పండి.


మీ కుటుంబ సభ్యులు మీ ఆటలు, పాఠాలు మరియు ఇతర పనులలో సహాయ పడుతారు. కుటుంబ సభ్యుల అవసరం అందరికీ ఉంటుంది.

NOT TO BE REPUBLISHED

కింది చిత్రాలు గమనించండి.



- విమల తన ప్రక్కంటి రాధ ఇంటికి వెళ్తోంది.




కింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

- ఈ చిత్రంలో విమల ఏమి చేస్తున్నది?
- ఎవరు సహాయపడుతున్నారు?
- మీ పనులకు ఇరుగుపొరుగు వారు సహాయం చేస్తారా?
- మీరు మీ ఇరుగు పొరుగు వారికి సహాయం చేస్తారా?

ఇరుగు పొరుగు వారికి సహాయం చేయు అలవాట్లు పెంచుకోండి.

NOT TO BE REPUBLISHED © SCERT



కింది చిత్రాలు గమనించండి. ఇవ్వబడిన వృత్తాలలో కింద పేర్కొన్న విధంగా రంగులు వేయండి.

- లావుగా ఉన్న వ్యక్తి - ఎరుపు రంగు.
- వంకీల జుట్టుగల వ్యక్తి - నలుపు రంగు.
- సన్నగా ఉన్న వ్యక్తి - నీలం రంగు.
- పొట్టిగా ఉన్న వ్యక్తి - ఆకుపచ్చ రంగు.
- పొడుగాటి వెంట్రుకలు గల వ్యక్తి - కేసరి రంగు.

NOT TO BE REPUBLISHED @KTBS

మీ స్నేహితులు/స్నేహితురాళ్ళ లక్షణాలను పట్టీ చేయండి.

స్నేహితులు/ స్నేహితురాళ్ళ పేర్లు	రంగు	ఎత్తు పొడవు/పొట్టి	లావు-సన్నం	వెంట్రుకలు (నేరు / వంకీజుట్టు)	వెంట్రుకలు పొడవు / పొట్టి

@KTBS NOT TO BE REPUBLISHED

పై పట్టికనుండి మీరు మరియు మీ స్నేహితులు/స్నేహితురాళ్ళ లక్షణాలకు గల వ్యత్యాసాలను గుర్తించి, స్నేహితులు/స్నేహితరాళ్ళతో చర్చించండి.



చిత్రంలో జానకి, ఫరీదా, సలీమ్, జాన్, రమేష్ వీరందరూ కలసి మెలసి తొక్కుడు బిళ్ళ ఆట ఆడుకుంటున్నారు. అందరూ చూడటానికి వేర్వేరుగా కనిపిస్తారు. వారందరూ కలసి బడికి వస్తారు. వారందరూ బడి సమవస్త్రాల్ని ధరిస్తారు. వారు కలసి చదువుకుంటారు. కలసి ఆనందిస్తారు. ప్రేమతో అభిమానంతో వారందరూ కలసి జీవిస్తారు. ఒకరికొకరు సహాయం చేసుకుంటారు.

మీరు మీ స్నేహితులు వేర్వేరుగా కనపడుతారు కదా? మీరు కలసి చదువుకోవడం, ఆడుకోవడం లేదా? మీరు ఒకరికొకరు సహాయం చేసుకొంటూ ప్రేమాభిమానాలతో ఉంటారు కదా?

పాడుతూ ఆనందించండి

నేను పొడుగు, నీవు పొట్టి,
వివిధ శరీర రంగు ;
బడిలో చదువుతున్న,
మన మిద్దరం స్నేహితులం.

నలుపు కాఫీ రంగు కండ్లు,
పొడవు పొట్టి వెంట్రుకలు ;
ముక్కు, చెవులన్నీ,
కొద్దిగా వేరె చూడటానికి.

నేను వేరు నీవు వేరు,
చూచువారి కండ్లకు ;
అయితేనేమి కలసి మనం,
ఆనందిస్తాం జత జతగా.

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం – 13

పండుగొచ్చింది పండుగ

S9R4H5


ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు

- కుటుంబం మరియు బంధువుల వేడుకలలో పాల్గొన్న దానిని గురించి నివేదిక తయారు చేస్తారు.

క్రింది చిత్రాలను గమనించండి. ఇక్కడ జరుగుతున్న వేడుకల పేర్లు ఇవ్వబడిన చదరాలలో రాయండి.







© KTBS NOT TO BE REPUBLISHED

రీటా పుట్టినరోజు పండుగ చిత్రాలను చూసి కథ చెప్పండి.













© KTBS NOT TO BE REPUBLISHED


కింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

- మీ ఇంట్లో ఏ వేడుకలు జరుగుతాయి?
- మీ ఇంట్లో ఆచరించు పండుగలు ఏవి?
- మీ ఇంట్లో జరుగు ఏదైనా వేడుక లేదా పండుగ గురించి రెండు వాక్యాలు చెప్పండి.
- మీరు మీ మిత్రుల ఇండ్లు లేదా బంధువుల ఇంట్లో జరిగిన వేడుకలకు వెళ్ళారా?
- అలాంటి వేడుకల పేర్లు చెప్పండి.

కింది చిత్రాలు గమనించండి. ఈ పండుగలు ఏవి, మీకు తెలుసా? ఇవ్వబడిన చదరాలలో వాటి పేర్లు రాయండి.








NOT TO BE REPUBLISHED © SCERT


దీపాలపండుగే దీపావళి. హిందువులు ఈ పండుగను చాలా సంతోషంతో జరుపుకుంటారు. ఇంట్లోనివారందరూ కొత్తబట్టలు ధరిస్తారు. రక రకాల తీపిపదార్థాలను తయారుచేసికొని తింటారు. హరిత టపాకాయలు పేలుస్తారు.





ఈద్-ఉల్-ఫిథర్ రంజాన్ నెల ఆఖరిలో ఆచరించు ముస్లింల ప్రధానమైన పండుగ. ఈ పండుగను ఒక నెల ఉపవాస ముండి, పిమ్మట జరుపు కొంటారు. ఇంట్లోని వారందరు. శుభాన్ని కోరి తీపిని పంచుతారు.

ఏసుక్రీస్తు పుట్టిన పండుగే క్రిస్‌మస్ పండుగ. క్రైస్తవులు ఈ పండుగను డిశంబర్ 25 వ తేదీన సంతోష సంభ్రమాలతో జరుపు కుంటారు. కొత్త బట్టలు ధరించి, కేక్ పంచి **అందరికీ శుభాకాంక్షలు** తెలుపుతారు.




© CTBS NOT TO BE REPUBLISHED


కింది చిత్రాలు గమనించి, ఈ వేడుకలలో మీరు పాల్గొని ఉన్నచో (✓) గుర్తు వేయండి.





కింది చిత్రాలు చూసి పండుగల పేర్లు రాయండి.









@KTBS NOT TO BE REPUBLISHED

చిత్రాలు చూసి, వేడుకల పేర్లు రాయండి.









మీ బడిలో ఆచరించే పండుగలు / వేడుకల పేర్లు చెప్పండి. మీరు మీ మిత్రులు బడిలో జరిగే ఉత్సవాలలో ఏ విధంగా పాల్గొంటారు? చెప్పండి.


మీ బడిలో జరిగే మీకు ఇష్టమైన వేడుకను గురించి వివరించండి.



NOT TO BE REPUBLISHED

కింది చిత్రాలకు రంగులు వేయండి.







@SCERT NOT TO BE REPUBLISHED

వివిధ రకాల ముగ్గులు వేయడం నేర్చుకోండి. పెద్దలు ముగ్గులకు రంగులు వేయడం గమనించండి.

మీ ఇంట్లో చేయు పండుగలు లేదా వేడుకలకు మీ కుటుంబ సభ్యులు ఇంటిని ఎలా అలంకరిస్తారో గమనించి, మీరు కూడా నేర్చుకోండి.


పాఠం - 14

పెద్దల సంరక్షణ

G2T2I8

ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు

- రోగులకు మరియు వృద్ధులకు సహాయం చేయు మనోభావం పెంపొందించు కుంటారు.





© @KTBS NOT TO BE REPUBLISHED

కింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.


- అవ్వ ఎందుకు పడుకొంది?
- రాజు అవ్వకు ఎలా సహాయంచేశాడు?
- మీ నాన్న, అమ్మ, అవ్వ, తాతకు మీరు ఎలా సహాయపడుతారు?

కింది చిత్రాలను చూడండి. పిల్లలు ఏమి చేస్తున్నారో చెప్పండి.








కింది చిత్రాలను గమనించండి. సరి అనిపించినదానికి (✓) గుర్తు వేయండి. తప్పు అని పించినదానికి (✗) గుర్తు చేయండి.















@KTBS NOT TO BE REPUBLISHED

కింది చిత్రాలను గమనించండి. ఈ సందర్భాలలో మీరు ఏం చేస్తారో చెప్పండి.



NOT TO BE REPUBLISHED @KVS

పాడుతూ ఆనందించండి

పెద్దలకు కావాలి సహకారం
రోగికి కావాలి ఉపచారం
మీరు నేర్చుకోండి చేయడం ఉపకారం
పెంపొందించుకోండి మీరు మమకారం

మనం పెద్దలను గౌరవించాలి. వయస్సయిన వారిని, రోగులను ప్రేమతో చూసుకోవాలి

పాఠం-15

సహాయం - సహకారం

Z5Q3E7

ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు

- ఇంట్లో ఎవరెవరు ఏ ఏ పనులను చేస్తారో గుర్తిస్తారు.

ఇది రాము ఇల్లు. ఇక్కడ రాము యొక్క నాన్న, అమ్మ, అవ్వ, అక్క మరియు అన్న నివసిస్తున్నారు. మీరు చేస్తున్నపనులను గమనించండి.



@RTBS TO BE REPUBLISHED

ఎవరు ఏ పనులు చేస్తున్నారు? ఇవ్వబడిన చదరాలలో రాయండి.

- తోటకు నీరు వేయడం
- పూలు కోయడం
- జడ వేయడం
- పుస్తకాలు జోడించడం

ఉదయం నుండి రాత్రి వరకు మీ ఇంట్లో జరిగే పనులు గుర్తుంచుకోండి. ప్రతి పనిని కుటుంబంలోని ఏ సభ్యులు చేశారో చెప్పండి.

ఇది మమత ఇల్లు, ఇక్కడ ఆమె తాత, నాన్న, అమ్మ, అన్న, ఆమె నివసిస్తున్నారు. ఈ చిత్రం ఆమె ఇంట్లో జరుగుతున్న పనులు కింది చిత్రాలలో చూపించబడినవి.








కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి.


- మమత ఇంటిలో ఏ ఏ పనులు జరుగుతున్నాయి? చెప్పండి.
- ఈ పనులను ఎవరు చేస్తున్నారు?
- ఈ పనులన్నింటిని ఒక్కరే చేస్తే ఏమౌతుంది ? ఆలోచించండి!
- మీ ఇంట్లోఅందరూ కలిసి చేయు పనులు చెప్పండి.
- ఇంట్లోని వారందరూ కలిసి పని చేయడం వలన కలిగే ప్రయోజనాలు చెప్పండి.

NOT TO BE REPUBLISHED © SCERT

మీ ఇంట్లో మీరు చేసే పనులకు(✓) గుర్తు వేయండి.








@KTBS NOT TO BE REPUBLISHED


మీరు ఇండ్లలో ఏఏ పనులలో సహాయపడుతారు. చెప్పండి


కింది చిత్రాలను జతపరచండి.




















@KTBS NOT TO BE REPRINTED

కింది విధంగా అభినయం చేయండి.

1) బావిలో నుండి నీరు చేదడం.
2) మొక్కలకు నీరు పోయడం.
3) కట్టెలు కొట్టడం.
4) పాత్రలు కడగడం.
5) బట్టలు ఉతకడం.
6) చెత్త ఊడ్చడం.
7) కాయగూరలు తరగడం.
8) జడ అల్లడం.

©KTBS NOT TO BE REPUBLISHED

పాడుతూ ఆనందించండి

మా ఇల్లే ఆలయం,
చూడటానికి ఎంతో అందం ;

ఇక్కడ చేరి పనిచేసి
పెంచండి పూల పందిరి;
ఆదా చేయండి సమయం, పొందండి సుఖం,
లభిస్తాయి ప్రేమాభిమానాలు.

పాఠం - 16

ఆడుతూ ఆనందించండి

F1H5A2

ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,

- బడి లోపల మరియు వెలుపల ఆడే ఆటలను పట్టీ చేస్తారు.

కింది చిత్రాలను గమనించి, మీరు ఇల్లు మరియు బడిలో ఆడు ఆటలకు (✓) గుర్తు చేయండి.



© SCERT NOT TO BE REPUBLISHED



మీరు మీ మిత్రులతో కలసి, గుంపులో ఏ ఏ ఆటలు ఆడుతారో చెప్పండి. కింద ఐదు ఆటల పేర్లు రాయండి.

_____

_____

_____

_____

_____

@KTBS NOT TO BE REPUBLISHED

కింది చిత్రాలను గమనించండి. ఈ ఆటలను ఎక్కడ ఆడుతున్నారు? కింద సంబంధించిన చదరంలో (✓) గుర్తు వేయండి.



లోపల ☐ వెలుపల ☐



లోపల ☐ వెలుపల ☐



లోపల ☐ వెలుపల ☐



లోపల ☐ వెలుపల ☐

కింద పట్టీ చేసిన ఆటలలో వెలుపల లేదా లోపల ఆడు ఆటలకు ఆయా పట్టికలో (✓) గుర్తు వేయండి.

ఆటలు	లోపల	వెలుపల (బయట)
పాచికలు		
కేరం		
కుంటేబిళ్ళ		

© KTBS NOT TO BE REPUBLISHED


ఆటలు	లోపల	వెలుపల (బయట)
బారాకట్టె		
లగోరి		
క్రికెట్		
పామునిచ్చెన		
జూజాట		
బారాకట్టు		
బారాకట్టె		
తొక్కుడు బిళ్ళ		
క్రికెట్		
పాము - నిచ్చెన ఆట		
జూటాట		
తాడాట		
దాగుడు మూతలాట		
వాలిబాల్		
కబడ్డి		


@KTBS NOT TO BE REPUBLISHED

బడిలోపలగాని, ఇంటిలోపలగాని ఆడే ఆటలను లోపలి ఆటలు (ఇండోర్) అంటారు.


బడివెలుపలగాని, ఇంటివెలుపల గానిఆడే ఆటలను మైదానం ఆటలు (ఔట్‌డోర్)అంటారు.

కింది ఆటలను గమనించండి. ఇవ్వబడిన చదరాలలో లోపలి ఆటలకు □ మరియు మైదానపు (వెలుపల) ఆటలకు Δ గుర్తు వేయండి.













© KTBS NOT TO BE REPUBLISHED

కింది ఆటలు ఆడటానికి ఉపయోగించే వస్తువులను ఇవ్వబడిన స్థళంలో రాయండి.


క్రికెట్	_____	_____	_____
తొక్కుడు బిళ్ళ	_____	_____	_____
బిళ్ళంకోడి	_____	_____	_____
వాలిబాల్	_____	_____	_____
రాళ్ళాట	_____	_____	_____
పాము నిచ్చెన	_____	_____	_____
బారాకట్టె	_____	_____	_____
గోళీలాట	_____	_____	_____
కబడ్డి	_____	_____	_____
దాగుడు మూతలాట	_____	_____	_____


బడి లోపల, వెలుపల ఆడే ఆటల చిత్రాలుసేకరించి, కింది ఖాళీ స్థలంలో అంటించండి.

బడి లోపల	బడి వెలుపల

@KTBS NOT TO BE REPUBLISHED

చుక్కలు కలిపి, కింది చిత్రాలకు రంగులు వేయండి.





@KTBS
NOT TO BE REPUBLISHED

పాడుతూ ఆనందించండి

ఆటల రకాలు వందలాది,
లోపల వెలుపల ఎన్నెన్నో

తొక్కుడు బిళ్ళ, క్రికెట్ వెలుపల,
ఆడటానికి కావాలి మైదానం.

కేరం ఆడటానికి లోపలి మైదానం,
పాచికలాటకు చాలు లోపలి మైదానం,

గిర గిర తిరిగే బొంగరం ఆట
చటపట ఎగిరింది చిన్నీ పని.

తిరుగుతూ ఎగిరే బంతి దృశ్యం,
రక రకాల రంగుల గోలీల పరుగు

మిత్రులు కలసి ఆడారు,
ఆడుతూ పాడుతూ ఆనందించును.

@KEBS NOT TO BE REPUBLISHED

పాఠం - 17

మాకు ఇవి కూడా కావాలి

P4P7V7


ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,


- పిల్లలు తమ అవసరాల గురించి తెలుసుకుంటారు.

కింది చిత్రాల వలన మీరేం తెల్సుకొంటారు?



నేను చదువు కోవడానికి బడికెళ్తాను.






కాయగూరలు తేవడానికి మార్కెట్ కెళ్తాను.






బియ్యం, గోధుమలు కావాలి. చౌక దుకాణానికి వెళ్తాను.






బాగా జలుబు చేసినది ఆస్పత్రికి వెళ్ళి మందు తెస్తాను.



© KTBS NOT TO BE REPUBLISHED





ఊరికి, వెళ్ళడానికి
బస్సునిలయానికి వెళ్ళాలి.





బడి, మార్కెట్, ఆసుపత్రి, చౌకదుకాణం, బస్సు నిలయం, తపాలా కార్యాలయం మొదలగునవి మన అవసరాల్ని తీరుస్తాయి.


కింది చిత్రాలను చూడండి. ఇవి మీ ఊళ్ళో ఉంటే, చదరంలో (✓) గుర్తు వేయండి.














ఇవి మీకు ఎందుకు కావాలి? చెప్పండి.


© SCERT TOKAPUR PUBLISHED

గీతలు గీసి జతపర్చండి:
























@KTBS NOT TO BE REPUBLISHED

పాడుతూ ఆనందించండి

ఆటలు ఆడటానికి పాఠం నేర్చుకోవడానికి,

పాఠశాలలో మీరు చేరండి,

అవ్వా-తాత ఊరికి వెళ్ళడానికి,

పోం పోం బస్సును మీరెక్కండి.

చూడటానికి రకరకాల కూరగాయలు, పండ్లు,

మార్కెట్‌లో చాలవు కండ్లు,

అంగళ్ళలో దొరికేది బన్ను,

ఆసుపత్రి కూడా కావాలి పుండు మానడానికి.

అన్నీ మనకే, ఇవన్నీ మనకే,

పాడు చేస్తేఉండవు మనకు,

సౌకర్యాలన్నీ మన కోసం,

కాపాడుదాం మనం బాగా.

@KTRS NOT TO BE REPUBLISHED

ఇవన్నీయూ మనకు కావాలి.



© NCERT NOT TO BE REPUBLISHED

పాఠం 18


ఆకాశవీధిలో

X7D1D4

ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,

- సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు వీక్షించి కంటికి కనబడే వాటి లక్షణాలను గుర్తిస్తారు.
- తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం దిక్కులను గుర్తిస్తారు.


కింది చిత్రం గమనించండి ఇప్పుడు ఏ సమయం (వేళ) చెప్పండి.





© SCERT NOT TO BE REPUBLISHED

పగటి పూట ఆకాశంలో మీకేమి కనబడుతుంది? కింద రాయండి.


బుజ్జీ వైన చూడు నేనే సూర్యుణ్ణి.
నేను పగటి పూట కన్పిస్తాను.
మీకందరికీ వెలుగును ఇస్తాను.









© SCERT
NOT TO BE REPUBLISHED




నేను ఉదయించే (పుట్టే) దిక్కు మరియు అస్తమించే దిక్కు ఏదో మీకు తెలుసా? ప్రక్క చిత్రం చూడండి. తూర్పు దిక్కులో నేను ఉదయిస్తాను. రెహానా నాకు ఎదురుగా నిలబడి నేను ఉదయించడం చూస్తోంది







© KTBS NOT TO BE REPUBLISHED


ఇప్పుడు రెహానా పశ్చిమ దిక్కుకు వీపు పెట్టింది. నేను అస్తమించే దిక్కు పశ్చిమం






రెహానా ఇప్పుడు తన ఎడమ చేతిని చాచి వృక్షం చూపిస్తోంది వృక్షం ఉత్తర దిక్కు లో ఉంది.







@KTBS NOT TO BE REPUBLISHED



రెహానా ఇప్పుడు తన కుడి చేతిని ఇంటివైపు చాచింది. ఇదే దక్షిణ దిక్కు. రెహానా ఇల్లు దక్షిణ దిక్కులో ఉంది.






పిల్లలూ! నేను ఉదయించే దిక్కుకు ఎదురుగా నిలబడి తూర్పు, పశ్చిమం, ఉత్తరం, దక్షిణం దిక్కులను గుర్తించండి.

© KSEBS NOT TO BE REPUBLISHED


కింది చిత్రంలో పవన్ తూర్పు దిక్కుకు ఎదురుగా నిలబడి ఉన్నాడు. చిత్రాన్ని వీక్షించి తరువాతి పుటలోగల వాక్యాలను పూర్తి చేయండి.



- కొబ్బరి చెట్టు పవన్ కు _____ దిక్కులో ఉంది.
- కుక్క _____ దిక్కులో ఉంది.
- దక్షిణ దిక్కులో _____ ఉంది.

ఆడుతూ నేర్చుకోండి :

స్నేహితులతో కలిసి మైదానంలోకి వెళ్ళి సూర్యునికి ఎదురుగా నిలబడండి. మిగిలిన మూడు దిక్కులను గుర్తించే ఆటఆడండి. దిక్కులను సరిగ్గా గుర్తించినవారు ఆటలో గెలిచినట్లు.




@KTR NOT TO BE REPUBLISHED

పై చిత్రం గమనించండి సామాన్యంగా ఇవి పగటి పూట చేయు పనులు. ఉపాధ్యాయులు లేక పెద్దల సహాయంతో ఇవి ఏ పనులో ఇవ్వబడిన చదరాలలో రాయండి.

పగటిపూట మీరు చేయు పనులు గురించి, మీ స్నేహితులతో చర్చించండి.

సూర్యున్ని నేరుగా కంటితో చూడకండి. సూర్యుని చూడడానికి ప్రత్యేకంగా తయారు చేసిన కళ్ళద్దాలు ఉన్నాయి. వీటి ద్వారా ఉపాధ్యాయులు లేదా పెద్దల సహాయంతో చూడండి.



నేను అస్తమించే సమయం అయ్యింది. ఇక చీకటి అవుతుంది! ఇప్పుడు ఆకాశాన్ని చూడండి.



మీకు రాత్రులలో ఏమి కనబడుతుంది. ఇక్కడ రాయండి.

_____ _____




నేను చంద్రుణ్ణి. ఆకాశంలో రాత్రి పూట కన్పిస్తాను. ప్రతి రోజు నా ఆకారాన్ని గమనించండి. నా ఆకారం మారుతోంది కదా! నేను నిండుగా కనపడే దినమే ***పౌర్ణమి.*** *నేను పూర్తిగా కనపడనిరోజే* ***అమావాస్య.***

NOT TO BE REPUBLISHED @KTBS

చేసి చూడండి :


కింద 15 చదరాలు ఇవ్వబడినవి. పౌర్ణమి నాటి నుండి ప్రారంభించి, అమావాస్య వరకు ప్రతి దినం ఆకాశం చూసి, చంద్రుని ఆకారాలు కింది చదరాలలో రాయండి.



పౌర్ణమి, అమావాస్యలు ఎన్ని రోజుల కొక సారి వస్తాయో, తెలుసుకోండి.



పిల్లలూ రాత్రి వేళ ఆకాశంలో మీరు మమ్మల్ని కూడా చూశారు కదా!




మేమే నక్షత్రాలు. రాత్రి వేళ ఆకాశంలో మేము ప్రకాశిస్తుంటాం. మమ్మల్ని లెక్కించ గలరా?



@KTBS NOT TO BE REPUBLISHED

చుక్కల్ని కలిపి, రంగులు వేయండి.



పాడుతూ ఆనందించండి

సూర్యుడు వచ్చాడు ఆకాశం నుండి,
కిరణాలు వెదజల్లుతూ శరీరం నుండి,
పక్షులు ఎగిరాయి గూళ్ళల్లో నుండి,
పనులు సాగాయి త్వరత్వరగా.

చందమామా రావే,
వెన్నెలను తేవె,
చుక్కల జతలో చేరు,
వేకువ దాకా ఆడూ.

మెరిసే మెరిసే ఓ తారా,
రావే రావే మావద్దకు,
మెరిసే నీకాంతిలో,
ఆడుతాం మేం ఎగురుతూ.

© KTRS NOT TO BE REPUBLISHED

పాఠం – 19


ఎంతో చక్కటి మా ఊరు


C1J9Y5


ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,

- స్థానిక భౌగోళిక లక్షణాలను గుర్తిస్తారు.
- తమ మండలాలు, తాలూకాలను గుర్తిస్తారు.

కింది చిత్రాలను గమనించి, వెనుకటి తరగతిలో నేర్చుకున్న వాటిని గుర్తుకు తెచ్చుకోండి. చిత్రాల పేర్లు వాటి కింద ఇవ్వబడిన చదరాలలో రాయండి.










© KTBS NOT TO BE REPUBLISHED





నేను వెడల్పుగా లోతుగా ఉన్నాను. నా నీటిని బట్టలు ఉతకడానికి, వాహనాలు కడగడానికి, పశువులు- గొర్రెలను కడగడానికి, వ్యవసాయానికి ఇంకా వేర్వేరు పనులకు ఉపయోగిస్తారు. నేనెవరు?

నేనెవరు?



NOT TO BE REPUBLISHED © SCERT TBS

మీ ఊళ్ళో చెరువు ఉంటే, పెద్దలతో కలసి సందర్శించండి. అక్కడ జరిగే పనులను గమనించండి.

మీ ఊళ్ళో చెరువు నీరు శుభ్రంగా ఉందా, గమనించండి. ఈ నీటిని శుభ్రంగా ఉంచడానికి ఏమి చేస్తారు? చెప్పండి.

నా రంగు ఆకుపచ్చ. అనేక రకాల వృక్షాలు, మొక్కలు, ప్రాణులు, పక్షులు నాలో ఉన్నాయి నేను చల్లటి గాలిని ఇస్తాను.


నేనెవరు? ☐



మీ ఊరికి దగ్గరిలో అడవి ఉంటే అక్కడ గల ప్రాణులు, పక్షుల గురించి పెద్దలను అడిగి తెలుసుకోండి. అడవిలోని వృక్షాలు, మొక్కలను నరికితే ఏమవుతుంది? మీ స్నేహితులతో చర్చించండి.

ఎక్కడ చూసినా నీటిరాశి. అయితే నాది ఉప్పు నీరు. నా తీరంలో ఇసుక రాశియే ఉంటుంది. పడవలు నాపై పయనిస్తాయి. జాలర్లు చేపలు పడ్తుంటారు.

నేనెవరు? ☐



మీ ఊరి దగ్గరలో సముద్రతీరం ఉంటే, పెద్దలతో కలసి వెళ్ళి, అక్కడ జరిగే పనులను గమనించండి.

నేను ఎత్తుగా ఉంటాను. కొన్ని సార్లు రాళ్ళు - బండలు, నాలో ఉంటాయి. నాపై వృక్షాలు, మొక్కలు పెరుగుతాయి.


నేనెవరు? ☐



@KVBS NOT TO BE REPUBLISHED


మీ ఊరి దగ్గర కొండలు, గుట్టలు ఉంటే పెద్దలతో, స్నేహితులతో కలసి వ్యాహ్యాళి (విహారం) వెళ్ళండి. వాటి ఆకారాలను గమనించండి. అక్కడ కన్పించే వస్తువులను పట్టీ చేయండి.

జల జల మని ప్రవహిస్తాను. నా నీరు తాగడానికి, ఇతర పనులకు కావాలి కొన్ని మొక్కలు, నాలో పెరుగుతాయి చాలా ప్రాణులు నాలో నివసిస్తుంటాయి.



నేనెవరు? ☐

చుక్కలు కలిపి రంగులు వేయండి.



@KTBS NOT TO BE REPUBLISHED

ఆట్లాడండి.

కింది అక్షర బంధంలో మీ చుట్టు ప్రక్కల కనబడు వస్తువులు ఉన్నాయి. వాటిని గుర్తించి, గుండ్రం (వృత్తం) చుట్టండి. తరువాత పట్టికలో రాయండి. ఒక మాదరి కింద ఇవ్వబడినది.

క	ర	ప	ట	చె	ఓ	న	త
ద	ట	బ	డ	ట్టు	అ	జ	ష
ప	డ	వ	ఊ	రు	గ	న	అ
డు	గు	టి	చె	రు	వు	ము	డ
కి	ట్టు	గి	ళ	డు	నీ	ద్రం	వి
న	చె	ప	క్షు	లు	ళ్ళు	ఔ	ప
హ	లు	తం	ప్రా	జ	ల	టి	కే
స	ము	ద్రం	చ	జ	టు	పి	రి

మాదరి : సముద్రం

1. _____
2. _____
3. _____
4. _____
5. _____

© KTBS NOT TO BE REPUBLISHED

పాడుతూ ఆనందించండి

అక్కల్లారా ! అన్నల్లారా! రారండి,
ఊరు చూడటానికి రారండి,
మన చుట్టు ప్రక్కల ఉండేవాటిని,
చూచి-అడిగి తెలుసుకొందాం.


కొండ గుట్ట చెట్లు చేమలు,
మన చుట్టూ ఉంటాయి,
ప్రాణి పక్షి చెట్లు చేమలు,
అందులోటివి తెలుసుకుందాం.

చెరువులు కుంటలు నదులు,
చుట్టూ ప్రవహిస్తాయి,
సముద్రమే పెద్దన్నట,
తెలుసుకోవాలి అందరూ.

@KTBS NOT TO BE REPUBLISHED

మీ ఊరి చుట్టుప్రక్కల కొండలు, గుట్టలు, చెరువులు, నదులు ఉన్నాయా? ఉంటే అవి ఎక్కడ ఉన్నాయో, మీ స్నేహితులతో చర్చించి, వాటి గురించి తెలుసుకోండి.

కింది చిత్రం గమనించండి. సించనా తన ఊరిని పరిచయం చేసుకుంటోంది.



@KTBS NOT TO BE REPUBLISHED

కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి

- మీ ఊరి పేరు ఇక్కడ రాయండి _____
- మీ ఊరు ఏ మండలానికి చెందినదో, ఉపాధ్యాయుల సహాయంతో తెలుసుకొని, చదరంలో రాయండి. ☐
- మీ ఊరు ఏ తాలూకాకు చెందినదో, ఉపాధ్యాయులు లేదా పెద్దల సహాయంతో తెలుసుకొని, చదరంలో రాయండి ☐

పాడుతూ ఆనందించండి

ఊరు ఊరు మా ఊరు

ఏ ఊరు మీ ఊరు

మా ఊరు _____

మండలం మండలం మామండలం

ఏ మండలం మీ మండలం

మా మండలం _____

ఇదే విధంగా తాలూకా మరియు జిల్లాలకు పాటలు రాసి, మిత్రులతో రాగయుక్తంగా పాడండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

